విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 26, అక్టోబరు 2024

ఏఐఎస్ఎఫ్ జిల్లా 30వ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : నవంబర్ 12,13వ తేదీలో ఆదోని పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పిలుపునిచ్చారు. విద్యప్రైవేటీకరణ విద్య కార్పొరేటీకరణ విద్యాకాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కోరారు. శుక్రవారం కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక నారాయణ కళాశాలలో విద్యార్థులతో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సోమన్న మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలకు ఆదోని పట్టణం వేదిక కానుందని తెలిపారు. జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యువగళం పాదయాత్రలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలన్నారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. జైలు జీవితాలు అనుభవిస్తున్న ఖైదీలకు రోజుకు 100 రూపాయలు పైగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది కానీ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చేదిద్దే హాస్టల్ విద్యార్థులకు కేవలం 52 రూపాయలు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 2500కు పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్ భవనాలను గుర్తించి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి,సి.అశోక్ నగర సహాయ కార్యదర్శి కే.మధు,అంజి, నగర ఉపాధ్యక్షులు మహేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి, నగర నాయకులు మునిస్వామి ఉస్మాన్ పాల్గొన్నారు,

నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం : మంత్రి టిజి.భరత్

విశాలంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాలులో మేయర్ బివై రామయ్య అధ్యక్షతన నగరపాలక పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రితో పాటు ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు హాజరయ్యారు. ముందుగా ఇటీవల తుది శ్వాస విడిచిన ప్రముఖ దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటా మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మంత్రి హోదాలో తొలిసారి పాలకవర్గ వచ్చిన సర్వసభ్య సమావేశానికి వచ్చిన టి.జి. భరత్‌ను మేయర్, కమిషనర్ సత్కరించారు. తాగునీటి సమస్య, ఆక్రమణలులకు సంబంధించి వాడివేడిగా చర్చ జరిపారు. కార్పొరేటర్లు తమ వార్డులలో స్థానిక సమస్యలను లేవనెత్తారు. రూ.1.85 కోట్ల నిధుల ఖర్చుకు ఆమోదముద్ర వేశారు. మంత్రి భరత్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, మూడు నదులు ఉన్న నగరానికి నీళ్లు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు పగటిపూటే నీళ్ళు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్పొరేటర్లు తెలిపిన సమస్యలను, అధికారులు పేద ప్రజలకు కమ్యూనిటీ భవ నాలు ఎంతో అవసరమని, నగరంలో పలు చోట్ల కమ్యూనిటీ భవనాల్లో ఉన్న సచివాలయాలను ఖాళీ చేసి వేరే ప్రదేశానికి మార్చాలని ఆదేశిం చారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుం టున్నామని, రహదారుల విస్తరణ త్వరగా చేపట్టా లని ఆదేశించారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని, రహదా రులు, మురుగు నిర్మాణ పనులకు, అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మేయర్ మాట్లాడుతూ నగర ప్రజల చిరకాల కోరిక స్మార్ట్ సిటీ సాకారం చేసేందుకు సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుందని, మంత్రి టి.జి. భరత్ సారథ్యంలో అది నెరవాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో అవినీతిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ కల్లూరు ప్రాంతంలో పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ కోడుమూరు మూడు వార్డులలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

జీజీహెచ్‌లో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల: స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్న క్యాంటీన్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్‌లు ప్రారంభించామన్నారు. పేద ప్రజలకు రోగులకు వరమన్నారు. హాస్పిటల్‌కి వచ్చే ప్రతి పేదవారు, రోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం వైద్యశాలలోని స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ విభాగాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.రంజిత్ బాషా, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, సర్వజన వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.కె ప్రకాష్ పాల్గొన్నారు

ఆధార్ శిబిరం గడువు పెంచండి

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద మండలంలో ఉచిత ఆధార్ శిబిరాల గడువు పెంచాలని సీనియర్ టిడిపి నాయకుడు గాలి వీరభద్ర గౌడ కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్న రైతులు, విద్యార్థులు ఆధార్ కేంద్రాలకు రావాలంటే కష్టంగా ఉన్నదని అన్నారు. కేవలం మూడు రోజులకే ఆధార్ శిబిరాలు నిర్వహించడంతో భారీ క్యూ ఉంటున్నది, ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ఆధార్ శిబిరం గడువు పెంచాలని కోరారు.

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

విశాలాంధ్ర, సి.బెళగల్ : పోలకల్ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గుండ్రేవుల మునిచంద్ర(35) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ముని చంద్ర ది నిరుపేద కుటుంబం. ఇతను గూడూరులో ఎలక్ట్రికల్ షాప్ లో పని చేస్తూ ఉండేవాడు. ముని చంద్ర భార్య రోజు కూలి.శుక్రవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కు తీసుకెళ్లే లోపే మృతి చెందాడు. ముని చంద్రకు భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

చెట్టును ఢీకొన్న బొలెరో వాహనం

ఇద్దరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర, కోడుమూరు : గూడూరు మండలం కె.నాగలాపురం స్టేషన్ పరిధిలోని పెంచికలపాడు గ్రామ సమీపంలో బొలెరో వాహనం చెట్టును ఢీకొన్న ప్రమాదం లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ విషాదకర సంఘటన గురువారం సాయంత్రం కొత్తూరు-పెంచికల పాడు గ్రామాల మధ్యలో చోటుచేసుకుంది. కే.నాగలాపురం పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఆళ్లగడ్డకు చెందిన గుర్రప్ప, మైదుకూరుకు చెందిన రామయ్య తెలంగాణకు చెందిన వెంకటయ్య బొలెరో వాహనాన్ని అద్దెకు తీసుకొని ఎమ్మిగనూరుకు పందుల వ్యాపార నిమిత్తం వచ్చారు.పందుల కొనుగోలు అనంతరం ఎమ్మిగనూర్ నుంచి కర్నూలు మీదుగా ఆళ్లగడ్డకు బొలెరో వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యలో కొత్తూరు పెంచికలపాడు మధ్య బొలెరో వాహనాన్ని అతివేగంగా డ్రైవరు నడుపుకుంటూ వచ్చి వేప చెట్టును ఢీకొట్టడంతో క్యాబిన్‌లో ఉన్న రామయ్య, గురప్ప అక్కడికక్కడే మృతి చెందారు. వాహన డ్రైవర్ గందం వెంకటయ్యకు బలమైన రక్త గాయాలయ్యాయి. గాయాలపాలైన డ్రైవరును కర్నూలు జీజీహెచ్‌కు తరలించగా ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు. నాగలాపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

- రమేష్ సిపిఐ మండల కార్యదర్శి

విశాలాంధ్ర, ఓర్వకల్లు : సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 26 27 తేదీల్లో నగర సమితి ఆధ్వర్యంలో ఓర్వకల్లులోని ఎయిర్‌ఓన్ హోటల్‌లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని శుక్రవారం ప్రకటనలో సిపిఐ మండల కార్యదర్శి రమేష్ అన్నారు. మాట్లాడుతూ ఓరకల్లు మండలంలో జరిగే కర్నూలు నగర పార్టీ శిక్షణా తరగతులు 26,27 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు ఉంటాయి. ముఖ్య అతి థులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య సిపిఐ కర్నూల్లు జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, సీపీఐ కర్నూల్లు నగర కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, పార్టీ కామ్రేడ్స్ వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు.

వేదవతి కాజ్వే ఎత్తు పెంచండి ..

విశాలాంధ్ర, హొళగుంద: మార్ల మడకి సమీపంలో ప్రవహించే వేదావతి నదిపై కాజువేను ఎత్తుగా పెంచాలని ప్రజలు శుక్రవారం డిమాండ్ చేశారు. గతంలో రూ.1.34 కోట్లతో చిన్నపాటి కాజువేను అధికారులు నిర్మించారని దీనివల్ల 34 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఎంతో అనుకూలమైంది. అయితే భారీ వరద నీటికి చిన్నపాటి కాజ్వే మునిగిపోవడం వల్ల రెండు రాష్ట్రాల ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. కాజ్వే మీదుగా నీరు ప్రవహించడం వల్ల రోజుల తరబడి ఆలూరు మీదుగా అధిక ఛార్జీలు చెల్లించి కర్ణాటక ప్రాంతాలకు ప్రయాణిస్తున్నా మని ప్రజలు తెలిపారు. వ్యక్తిగత, ఆర్థిక, విద్య, వైద్య సదుపాయాల కోసం బళ్లారికి వెళ్లాలంటే కష్టంగా ఉన్నదని అన్నారు. ఎల్లమ్మ, ఉలిగమ్మతో పాటు ధర్మస్థల మంజునాథస్వామి హంపి విరూపాక్షస్వామి ఆలయాలను సందర్శించుకోవాలంటే కాజ్వే దాటి పోవాల్సిందేనని భక్తులు తెలిపారు. కాజ్వే ఎత్తు పెంచి రాకపోకలకు అనుకూలం చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం అందించిన ఎస్పీ

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుంద పోలీస్‌స్టేషన్లో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న షేక్‌అక్బర్ భాషకు శుక్రవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఎస్బిఐ హెడ్ కానిస్టేబుల్ షేక్ అక్బర్ బాషా మాట్లాడుతూ దసరా, దేవరగట్టు బన్నీ ఉత్సవంలో ఎలాంటి సంఘటన జరగకుండా శాంతిభద్రతలు కాపాడినందుకు పోలీస్‌శాఖలో ఎంతో బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించినందుకు ఎస్పీ బిందు మాధవ్ ప్రశంసాపత్రాన్ని అందించారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పోలీసు సేవలు అందిస్తామని తెలిపారు.

మహిళాభ్యుదయమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగు మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచులకు ఎన్నికల ముందు "సూపర్ సిక్స్" ద్వారా ఇచ్చిన హామీలలో భాగంగా అతి త్వరలోనే దీపావళి పండుగ సందర్భంగా అక్క చెల్లెళ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చి వాళ్ల కళ్ళలో ఆనందాన్ని చూడాలన్న కూటమినేతల కల నెరవేరబోతున్నదని తెలిపారు. ఇప్పటికే పెన్షన్ల పెంపు, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, గ్రామసభల ద్వారా మౌలిక సదుపాయాల గుర్తింపు, సిసి రోడ్లకు, డ్రైన్లకు శంకుస్థాపనలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయన్నారు. ఇదంతా చంద్రబాబు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ ఆలోచనల వల్లనే సాధ్యపడిందని వెల్లడించారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు ఇతర అంశాల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర కర్నూల్ రూరల్ : ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు ఇతర అంశా ల్లోను రాణించాలని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ సూచించారు. స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో జిజ్ఞాస 2024 కార్యక్రమంలో భాగంగా ఈనెల 24,25 తేదీల్లో-నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీల్లో వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ ఈసీఈ మూడవ సంవత్సరం విద్యార్థులు మొదటి బహుమతి సాధించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ కాలేజీల నుండి 23 బృందాలు పాల్గొని రూ.3 వేల నగదు బహుమతి సాధించిన వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు సి.హెచ్. మనీష్‌కుమార్, బి.ధరణి, సి.నవీన్లను వి.సి అభినందించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్‌నాయుడు, వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.హరిప్రసాదరెడ్డి, ఈసీఈ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ శరత్ అభినందించారు.

మండల సమైక్య అధ్యక్షురాలుగా జుబేదా

విశాలాంధ్ర-కల్లూరు : మండల సమైక్య అధ్యక్షురాలుగా జుబేదాబి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏపీఎం పుష్పావతి తెలిపారు. శుక్రవారం షరీన్ నగర్‌లోని ఎంఎంఎస్ కార్యాలయంలో మండల స్థాయి పొదుపు మహిళల, బుక్కీపర్ల సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణపై సంఘాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిర్ణయించి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా తడకనపల్లి గ్రామానికి చెందిన జుబేదాబి, ఉపాధ్యక్షురాలుగా శాంతి, సెక్రెటరీగా అరుణ, ఈశ్వరమ్మ, ట్రెజరర్‌గా రాణిని ఎన్నుకున్నారు. సీసీలు బుక్ కీపర్లు అకౌంటెంట్ పాల్గొన్నారు.

'డబుల్‌ఇస్మార్ట్' జీతెలుగులో ..

విశాలాంధ్ర. కర్నూలు : ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన మాస్‌ఎంటర్‌టైనర్ 'డబుల్ ఇస్మార్ట్' సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జి తెలుగులో ఈ ఆదివారం అక్టోబర్ 27న ప్రదర్శన కానుంది. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్) చుట్టూ తిరుగుతుంది. అతను గ్లియోమా నిర్ధారణ అయిన తర్వాత మరణం నుండి తప్పించుకోవడానికి ఆరాటపడతాడు. అతని జ్ఞాపకశక్తిని మరొకరి మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుంది. కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ మాస్‌ఎంటర్టైనర్ని జీ తెలుగు వేదికగాఆదివారం మీరు తప్పకుండా చూడండి.

కర్నూల్ డీఈఓగా సామ్యుయేలు..

విశాలాంధ్ర, కర్నూల్ రూరల్ : ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కె.సామ్యుయేలు, శుక్రవారం మధ్యాహ్నం 12.30 కు రిలీవ్ అయ్యారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి, కర్నూలు కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న యస్.శ్యాముల్ పాల్ నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా మధ్యాహ్నం 12.30 బాధ్యతలు చేపట్టారు. జిల్లా విద్యా శాఖాధికారికి జిల్లా సర్వోన్నతాధికారి, డీఈవో ఆఫీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

గోనెగండ్లలో డ్రైడే ఫ్రైడే పరిశీలన

విశాలాంధ్ర, గోనెగండ్ల: గోనెగండ్ల గ్రామంలో శుక్రవారం జిల్లా వైద్యాధికారి భాస్కర్‌రెడ్డి, స్థానిక వైద్యాధికారికార్తీక్ సూపర్వైజర్లు ఎంఎల్ హెచ్‌పీ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు డ్రైడే ఫ్రైడేను పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో డెంగీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌ఎ జాగ్రత్తగా ఏరియాల్ లార్వా సర్వే ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే చేయాలని మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రవళి, కార్తిక్, రంజిత పాల్గొంది.

నిందితులకు ఉచిత న్యాయవాదిని కల్పిస్తాం

విశాలాంధ్ర-ఆదోని క్రైమ్ : ఆర్థిక స్తోమత లేని నిందితులకు ఉచిత న్యాయవాది కల్పించే వెసులుబాటు ఉందని, లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున ఉచిత న్యాయవాదిని నియమి స్తామని డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నీల వెంకట శేషాద్రి అన్నారు. శుక్రవారం ఆదోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా సబ్ జైల్లో ఖైదీల బరాక్స్, రేషన్ స్టోర్ లను పరిశీలించిన అనంతరం నిందితులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ యజ్ఞ నారాయణ, ఏజీఎఫ్ సిఎం జడ్జ్ కుమారి వల్లి, జైలు సూపరింటెండెంట్ నజీర్ అహ్మద్, లీగల్ అడ్వకేట్ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ...

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని నిరుపేద కుటుంబానికి మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్మోహన్ నిత్యావసర వస్తువుల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ షాహిన్, షేక్ అలీ సాహెబ్ దంపతుల కుమార్తె వివాహం ఈనెల 27న జరుగుతుండడంతో తమ వంతు సహాయం గా పెళ్లికి కావలసిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు మైత్రి చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కర్నూల్ అసోసియేషన్ అధ్యక్షులు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జనరల్ బాడీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులుఎం.సుబ్బయ్య, సి.ప్రభాకర్‌రెడ్డి, జి.నాగశేషయ్య, నాగేంద్రనాథ్ యాదవ్, ఏ.మాదన్న, తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన జడ్జి

విశాలాంధ్ర గోనెగండ్ల: మండల కేంద్రమైన బీసీ బాలికల హాస్టల్ ను పత్తికొండ కోర్టు జడ్జి ఎంఎస్. భారతి రాత్రి 8:30గంటలకు సమయంలో ఆకస్మితంగా తనిఖీ చెశారు. హాస్టల్ బాలికలతోముఖాముఖి మాట్లాడారు. మిమ్మల్ని మీ వార్డెన్ ఎలా చూసుకుంటున్నారు... మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటున్నారా.. హాస్టల్లో భోజన వసతులు ఎలా ఉన్నాయి. మీతో వార్డెన్ ప్రవర్తన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వార్డెన్‌ను మరొక చోటికి బదిలీపై పంపిస్తామని పిల్లలను జడ్జి అడగగా పిల్లలందరూ ముక్తకంఠంతో మా వార్డెన్ మేడం మమ్మల్ని తల్లిగా చూసుకుంటుందన్నారు. అన్నివేళలా అందుబాటులో ఉంటూ మాకు కావలసిన వసతులు అన్నింటిని పర్యవేక్షిస్తుందన్నారు. మంచి భోజనం అందిస్తున్నారన్నారు. ఫ్యాన్లు, మంచాలు కొరత ఉన్నాయని తెలపలగా వీలైనంత త్వరగా అందేలా చూస్తామని జడ్జి హామీ ఇచ్చారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు : అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆటో కార్మికుల ఐక్యమత్యంతో ఈ ప్రభుత్వంపై పోరాడి సంక్షేమ బోర్డ్ ఏర్పాటుకు పోరాటం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప అన్నారు.. అనంతరం సిపిఐ కార్యాలయంలో మాచని సూపర్ స్కూల్ సమీపంలో ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు హాస్పిటల్ దగ్గర నూతన ఆటో వర్కర్స్ యూనియన్ తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మా గురుడు మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల వల్ల తినడానికి తిండిలేక వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగించలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికులను ఆ దుకోవాలని వారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలు చొప్పున ఆటో కార్మికులకు ఇవ్వాలన్నారు.. ఆటో కార్మికులకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు అమలు చేయాలన్నారు. కార్మికుల పిల్లలకు ఉచితంగా చదువు అవకాశం కల్పించి ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు విజయేంద్ర, రవి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

యథేచ్ఛగా వ్యాపార దుకాణాల్లో గృహ గ్యాస్ సిలిండర్ల వినియోగం

విశాలాంధ్ర-కల్లూరు: గృహాల్లో వినియోగించాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వ్యాపారులు బహిరంగంగా ప్రధాన రహదారుల పక్కన హోటళ్లకు వినియోగిస్తూ స్వేచ్ఛగా వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. ఈ తంతు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టినట్లు వ్యవహరి స్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి,.. మండల పరిధిలోని చిన్నటేకూరు, పెద్దటేకూరు, దూపాడు, లక్ష్మీపురం, వెంకన్న బావి, చౌరస్తా, పెద్దపాడు, సల్కాపురం, గోకులపాడు, నెరవాడ, పర్ల, రేమడూరు, ఉలిందకొండ, బస్తిపాడు తదితర గ్రామాల పరిధిలో అనేకమంది రెస్టారెంట్లు భోజన హోటల్లు ,టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్‌లను స్వేచ్ఛగా ఎలాంటి అనుమతులు పొందకుండానే వ్యాపార దుకాణాలను నిర్వహించడంతోపాటు ఇళ్లలో వాడుకునే వంటగ్యాస్ సిలిండర్ల సైతం వ్యాపారాలకు వాడుకుంటూ ప్రభుత్వానికి భారీ గండి కొడుతున్నారు. వాటిని నియంత్రించాల్సిన అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి వాటి వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు నెలకొంటున్నాయి. సాధారణ ప్రజలు బుక్ చేసుకున్న సిలిండర్లను వారికి సకాలంలో అందించకుండా డీలర్లు జేబులు నింపుకుంటు న్నారని ప్రజలు మండిపడుతున్నారు. గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే వాహనదారులు ఆయా గ్రామాల్లో వారికి అనువైన వ్యక్తుల దగ్గర వంట గ్యాస్ సిలిండర్లను నిలువ చేసి వారి ద్వారా ప్రజలు అధిక రేట్లకు కొనుగోలు చేసుకునే లాగా పథకాలు పని లబ్దిదారులకు సిలిండర్లను సకాలంలో అందించడం లేదని ప్రజలు వారి తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా సిలిండర్లు వాడుతున్న వ్యాపార దుకాణాలపై దాడులు నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా అలాగే సిలిండర్ల కోసం బుక్ చేసుకున్న సాధారణ ప్రజలకు సకాలంలో అందేలాగా చూడాల్సిన అవసరం ఉంది.

సూగూరు డిస్ట్రిబ్యూటర్ కాలువలో కొట్టుకొచ్చిన మహిళ మృతదేహం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : పెద్దకడుబూరు గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీ పరిధిలో ఉన్న సూగూరు డిస్ట్రిబ్యూటర్ కాలువలో కల్లుకుంట గ్రామ సమీపంలో శుక్రవారం మహిళ మృతదేహం కొట్టుకు వచ్చింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తన పోలీసు సిబ్బందితో వెళ్లి కాలువలోని మృతదేహాన్ని వెలికి తీయించారు. గుర్తు తెలియని 60 సంవత్సరాల మహిళగా గుర్తించారు. ఎస్ఐ నిరంజన్‌రెడ్డి పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సాగులో మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-పత్తికొండ : పంటల సాగులో రైతులు తగిన మెళకువలు, పద్ధతులు పాటించేయాలా సూచనలివ్వాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు వేదమని, ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ మౌనిక రైతు సేవ కేంద్రం సిబ్బందికి సూచించారు. శుక్రవారం పత్తికొండ డివిజన్‌లోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సస్యరక్షణ పద్ధతులు, పురుగుల మందు పిచికారిపై అవగాహన కల్పించారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో పండించిన పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ 2019లో ఉన్న క్రాప్ ఇన్సూరెన్స్ పాత విధానమే అమలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా, వాతావరణ బీమాపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ సంచాలకులు మోహన విజయ కుమార్, టెక్నికల్ ఏవో మునెమ్మ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి ..

ఏఎన్ఎం నాగమణి

విశాలాంధ్ర - ఆలూరు .. మండలంలోని అరికెర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎం నాగమణి, ప్రిన్సిపల్ నరసింహులు శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాఠశాలలో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు నీటి నిల్వ తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ శ్యామల, శారద, హెల్త్ సూపర్వైజర్ అనిల్ కుమార్ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర ఆదోని రూరల్: పత్తి,వేరుశనగ,శనగ పంటలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రస్తుత పంటలలో ఎదుర్కొంటున్న తెగుళ్లు, పురుగుల నివారణపై గ్రామ వ్యవసాయ సహాయకులు, విస్తరణ అధికారులకు శుక్రవారం వ్యవసాయ శాఖ డివిజన్ కార్యాలయ సమావేశ హాల్లో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత,సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ అరుణకుమారి, జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ గిరీష్, మండల వ్యవసాయ అధికారి అశోక్ కుమార్ రెడ్డి శిక్షణ ఇచ్చి పలు విషయాలను సూచించారు. ఆధునిక పద్ధతులతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని పొందే విధంగా రైతులకు సలహాలు ఇస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. తెగుళ్లు, చీడపీడిత పురుగులను అదుపు చేసే దిశలో కృషి చేయాలని ఆదేశించారు.

రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలను పరిష్కరిస్తాం ..

పెద్దకడబూరు తహసీల్దార్ శ్రీనాథ్

విశాలాంధ్ర-పెద్దకడబూరు : గ్రామాల్లో రీ సర్వే ద్వారా తలెత్తిన భూ సమస్యలను గ్రామసభల ద్వారా పరిష్కరిస్తామని తహసీల్దార్ శ్రీనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని జాలవాడి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాలవాడి గ్రామ రెవెన్యూ పరిధిలో రీ సర్వే ద్వారా తలెత్తిన భూ సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. రైతులు తమ సమస్యలకు సంబంధించిన సరియైన ఆధారాలతో గ్రామసభలో దరఖాస్తు సమర్పించాలని కోరారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులపై విచారణ చేసి 15 రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతుల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ తేజస్విని, వీఆర్వోలు కృష్ణమూర్తి, గురురాజుస్వామి, నరశింహులు, గ్రామ సర్వేయర్లు, టీడీపీ నాయకులు ముక్కన్న, శ్రీనివాసులు, మునిస్వామి, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధికి సహకరించాలి...

విశాలాంధ్ర. సి.బెళగల్ .: పశుగణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటు అందిం చాలని కొత్తకోట పశు వైద్యాధికారి కె.సుంకన్న అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలో ఆయన రైతులతో కలిసి పశుగణాభివృద్ధి పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం పశువైద్యాధికారి సుంకన్న మాట్లాడుతూ ఈనెల 25వ తారీకు నుండి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి ఆఖరి వరకు ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో 68వ పశుగణన జరుగుతుందని, అందరూ సహకరించి వివరాలను సక్రమంగా ఇవ్వా లన్నారు. పశుగణన పథకాల రూపకల్పనకు ఈ వివరాల సేకరణ ఉపయోగ పడుతాయన్నారు. పశు వైద్యాధికారితో పాటు రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

క్రీడాభారతి ద్వారా క్రీడా కారుల నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణం లోని జగద్గురు మఠం లో శుక్రవారం క్రీడా భారతి ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడు, నంద్యాల జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన క్రీడాభారతి ద్వారా క్రీడ ల నైపుణ్యత అంశం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ క్రీడభారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్. సుధాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు తాలూకా ప్రెసిడెంట్ గా గుణంపల్లి పురుషోత్తం రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో బిజ్జం సుబ్బారెడ్డితో పాటు నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, క్రీడాభారతి పదవి బాధ్యతలు కలిగిన పలువురు మాట్లాడుతూ యుక్త వయసు నుండి మధ్య వయసు ప్రతి ఒక్కరు వారి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా మానవ శరీరం సాంకేతిక పరమైన మార్పులు చెంది మనసు మెదడు ఆహ్లాదకరమైన చురుకు దనాన్ని కలిగి ఉండి శారీరక దృఢత్వానికి తోడ్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు క్రీడలను ప్రదర్శించడం వల్ల విద్యార్థి దశ నుండి అలవర్చుకోవడం ద్వారా వారి యొక్క నైపుణ్యతను బట్టి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అదనపు అర్హతలుగా గుర్తింపు రావడం వలన సమాజంలో పేరు ప్రతిష్టలు రాణించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ క్రీడాభారతి వ్యవస్థ ద్వారా మన దేశం యొక్క యువత వివిధ క్రీడ విభాగాలలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందాలని ఆలోచనతో క్రీడా భారతీయ వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులలో మన భారత దేశ సంప్రదాయ బద్ధమైన పురాతన క్రీడలను కూడా నేటి యువతరానికి పరిచయం చేయడం ద్వారా వారి విద్యా వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ విధంగా నేటి యువతరానికి క్రీడలలో రాణింప చేయాలంటే మేధావులు సంపన్నులు, ప్రభుత్వాలు తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందించాల్సిన బాధ్యత ఉన్నదని తెలిపారు. క్రీడల నైపుణ్యంతో నేటి యువతీ యువకులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని భారతదేశ ఖ్యాతి ప్రతిష్టలను పెంపొందించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

మైనారిటీ ఉద్యోగస్తుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల: మైనారిటీ ఉద్యోగస్తుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆల్మేవ నాయకులు పిలుపునిచ్చారు. ఆల్మేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ఎండీ అబులైస్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషాలు మాట్లాడుతూ ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూనెపల్లె నేషనల్ పిజి కాలేజీలో ఆదివారం నిర్వహించ బోయే వార్షిక రాష్ట్ర మహా సభకు నంద్యాలలోని వివిధ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ కార్యాలయాలలో, మున్సిపల్, జిల్లా పరిషత్, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, బ్యాంకింగ్, ఎలక్ట్రిసిటీ, ఏపీఎస్ఆర్టీసీ ఇలా అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న ముస్లిం, క్రైస్తవ మైనారిటీ ఉద్యోగస్తులందరూ హాజరు అవ్వాలని కోరారు. ఈ సభకు ఎన్ఎండీ ఫరూక్, న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయా, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషతోపాటు ఇతర జిల్లా ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల నుండి వచ్చే నాయకులు హాజరవుతారని, సభలో, నేడు ముస్లిం, క్రైస్తవ మైనారిటీ సమాజాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ఎదుట ఉంచి పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ఉద్యోగులందరూ ఈ మహాసభకు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీ, మహమ్మద్ గౌస్, ఖాశీం, షఫీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కోవెలకుంట్ల మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి, ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు బాల మద్దిలేటి, పుల్లయ్య, టీడీపీ నాయకుడు అర్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన చేసుకుంటే ప్రభుత్వ పథకాలు.

విశాలాంధ్ర - పాములపాడు : పశుగణన వలన ప్రభుత్వ పథకాలు పొందవచ్చు అని పాములపాడు మరియు వెంపెంట పశు వైద్య అధికారులు తెలిపారు. మండలంలోని పాములపాడు గ్రామంలో పశు వైద్యాధికారి అనిల్ ,సర్పంచ్ భాగ్యమ్మ వెంపెంట గ్రామంలో పశువై అధికారి భాస్కర్ మరియు సర్పంచ్ మాణిక్యమ్మ అఖిల భారత పశుగణన 2024 పోస్టర్స్ ఆవిష్కరించారు. పశు వైద్య అధికారులు మాట్లాడుతూ భవిష్యత్తులో పథకాలు కార్యక్రమాల సమర్థవంతమైన ప్రణాళిక కోసం పశువుల గణన కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి రైతులు ఎన్యుమరేటర్లుకు ప్రామాణికమైన డేటాను ఇవ్వాలని తెలిపారు. ప్రతి కుటుంబ యజమాని సరైన వివరాలు అందించాలని ఎద్దులు ఆవులు గేదెలు దున్నలు గొర్రెలు మేకలు కోళ్లు కుక్కలు పందులు అన్ని రకాల పశువుల సంఖ్య నమోదు చేస్తామని, ఈనెల 25వ తారీకు నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వ తారీకు వరకు పశుగణన జరుగుతుందనీ తెలిపారు. పశు వైద్య సిబ్బంది స్వాతి, ప్రసన్న, చాందిని, కరిముల్లా పాల్గొన్నారు.

పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అఖిల భారత పశుగణన ఆంధ్ర ప్రదేశ్ పోస్టర్‌ను ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ అఖిల భారత పశు గణన ఈనెల 25వ తేదీ నుంచి 28-2-25 వరకు జరుగుతుందని తెలిపారు.

మరుగుదొడ్లకు మరమ్మతు చేయండి

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలోని హెబ్బూర్ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లకు మరమ్మకు చేయాలి ప్రజలు కోరారు. మరుగుదొడ్లకు వాకిళ్లు దెబ్బ తిన్నా యని కొన్నింటికి వాకిల్లు లేవని వీటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నదని అన్నారు. మరుగుదొడ్లకు వాకిళ్లు దెబ్బ తినడం వల్ల విద్యార్థులు మూత్ర, మలవిసర్జన చేయాలన్న కష్టంగా ఉన్నదని మరుగుదొడ్ల వాకిళ్లు దెబ్బతిని నెలలు గడుస్తున్నా అధికారులు మరమ్మతు చేయడం లేదని ప్రజలు పేర్కొన్నారు. సంబంధిత మండల అధికారులు చర్యలు తీసుకొని వెంటనే మరుగుదొడ్ల వాకిళ్లు మరమ్మతు చేయా లని ప్రజలు విజ్ఞప్తి చేశారు

పశుగణన గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర, హొళగుంద: కోగిల తోటలో శుక్రవారం 21వ అఖిలభారత పశుగణ కార్యక్రమ గోడపత్రికలను వెటర్నరీ సహాయకుడు జిలాన్ తో పాటు గ్రామ పెద్దలు విడుదల చేశారు వెటర్నరీ సహాయకుడు జిల్లాను మాట్లాడుతూ పశు సంరక్షణ సమాచారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 25 నుండి 28 వరకు ప్రతి గ్రామంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం జరుగుతుందని అన్నారుప్రతి ఇంటికి వచ్చివిషయ సేకరణ దారులకు పశువుల సమగ్ర సమాచారం తద్వారా పశుగణ రంగ పథకాలు రూపకల్పనకు తోడ్పాటు అవుతుందని అన్నారుమన రాష్ట్రంలో 21.173 గ్రామాల ,పట్టణ ప్రాంతాలలో పశువుల వివరాలు నమోదు కార్యక్రమం జరుగుతుందనిపశువుల రకాలు గేదెలు గొర్రెలు ,మేకలు ,పందులు, గుర్రాలు వివిధ రకాల కోళ్లు పక్షులతో సహా 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారిగా సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. పశు గణనను ప్రతి ఐదు సంవత్సరాల ఒక్కసారి నిర్వహిస్తామని ప్రజలు పశువైద్యాధికారులకు సమగ్రమైన సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో పశు వైద్యసహాయకుడు జిలాన్ టిడిపి యువ నాయకులు రంగన్న, వీరేష్ , గోవర్ధన్ గ్రామ పెద్దలు శేషప్ప, నాగప్ప తదితరులు పాల్గొన్నారు

డ్రైనేజీ కాలువలు నిర్మించండి

విశాలాంధ్ర, హొళగుంద: హొళగుందలోని బీసీ కాలనీలో స్థానిక నేతాజీ పాఠశాల నుండి ఎయిర్టెల్ టవర్ వరకు డ్రైనేజీ నిర్మించాలని అధికారులకు ప్రజలువిజ్ఞప్తి చేశారు. డ్రైనేజ్ లేక మురికి నీటిని ఇంటి నుండి వేరే చోటకి ఎత్తి వేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ నిర్మించాలం టు సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. డ్రైనేజ్ లేక వర్షం నీరు ఇండ్లలో దూరుతున్నాయని వాపోయారు వీటి వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. మండల అధికారులకు చర్యలు తీసుకోని వెంటనేడ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరారు

ఎల్ఎల్‌సి కాలువలో తగ్గని నీటిమట్టం

విశాలాంధ్ర, హొళగుంద: తుంగభద్ర ఎల్ ఎల్ సి దిగువ కాలువలో నీటిమట్టం తగ్గడం లేదు. ఎల్ఎల్‌సి దిగువ కాలువలో నీరు పూర్తిస్థాయిలో ప్రవహించడం వల్ల ఆయకట్టు పంటలు పచ్చగా కళకళలాడుతున్నా యి. కాలువ నీటి ద్వారా సమతగిరి, హొళగుంద, గజ్జహళ్లి, హెబ్బటం ఎస్ఎస్ ట్యాంకులో నీటిని అధికారులు మళ్లించుకొని ప్రజలకు తాగునీటిని రోజు సరఫరా చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం వల్ల కాలువనీటికి డిమాండ్ కాస్త తగ్గిందని అధికారులు తెలిపారు. అయితే మిరప, వరి ఇతర పంటలు పండించుకోవడానికి ఆయకట్టు రైతులు కాలువనీటి ని ఆయా డిస్ట్రిబ్యూటరీ ద్వారా పొలాలకు కట్టుకుంటున్నారు. తుంగభద్ర డ్యామ్ లో శుక్రవారం 1633 అడుగులకు గాను 1631. 500 అడుగు ల నీరు ఉన్నాయి అలాగే 10 5 టీఎంసీలుకు గాను 101 టిఎంసిల నీరు డ్యామ్ లో నిల్వ ఉన్నాయి. డ్యంలో ఇన్ఫో 48221 క్యూసెక్ నీ రు ప్రవహిస్తుండగ అవుట్ లో 48314 క్యూసెక్ నీటిని తుంగభద్ర బోర్డు అధికారులు తుంగభద్ర నదికి ఆరు గేట్లు ఎత్తి విడుదల చేశారు. తుంగభద్ర ఎల్ ఎల్ సి దిగువ కాలువ నిండుకుండలా ప్రవహిస్తున్నది. డ్యాం లో నీరు పూర్తిస్థాయిలో అక్టోబర్ వరకు ఉండడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. వేదవతి నది వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నది. దిగువ కాలవకు సీసీ లైనింగ్ పనులు చేపట్టడం వల్ల నీరు వృధా కావడం లేదని, కాలువ నీరు వేగంగా ప్రవహిస్తున్నాయని నీటి ద్వారా ఎన్నో ఉపయోగాలు పొందుతున్నామని కాల్వ గట్లపై ఫుట్ బ్రిడ్జిలు అధికారులు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

5న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సదస్సు..

విశాలాంధ్ర-కల్లూరు : నవంబర్ 5వ తేదీ సాయంత్రం మూడు గంటలకు కర్నూలు నగరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి సదస్సు భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ కర్నూల్ టౌన్ సెక్రెటరీ పాముల కుమార్ శుక్రవారం తెలిపారు. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా విడుతల వారీగా ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయి సదస్సులు జరుగుతున్నాయని ఈ సదస్సులలో నాయకులు, కార్యకర్తలు, సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే 5వ తేదీ సాయంత్రం కర్నూల్ నగరానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగతో పాటు పలువురు జాతీయస్థాయి నాయకులు కార్యకర్తలు మేధావులు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో భవిష్యత్తు కార్యాచరణపై పెద్ద ఎత్తున సమావేశం జరుగుతుందని అలాగే రిజర్వేషన్ సాధనకై దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ శాంతియుతంగా హక్కులను సాధించుకోవడం జరుగుతుందని మరిన్ని అభివృద్ధి ఫలాలు భవిష్యత్తులో పొందాలంటే ప్రతిఒక్కరూ ఉద్యమ స్ఫూర్తి నింపుకొని శాంతియుతంగా పోరాడేందుకు కంకణం కట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా ప్రాంతాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి టీడీపీ సభ్యత్వ నమోదు

కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

సి బెళగల్ మండల మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్

విశాలాంధ్ర. సి.బెళగల్ : సి.బెళగల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సూచనలతో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వంద రోజుల పాలనలో అవ్వ తాతలకు పెన్షన్ 4000/- పథకం, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, నూతన ఇసుక విధానం, మద్యం పాలసీ, దీపావళికి మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అంద అందజేయడం జరుగుతుందని వారు అన్నారు.మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత ఎన్టీఆర్ పార్టీ బలోపేతానికి క్యాడర్ బలోపేతానికి గ్రామస్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పార్టీని పటిష్టం చేయడం జరిగింది అనిఅలాగే చంద్రబాబు నాయుడు పరిపాలనలో బడుగు బలహీన వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చి పార్టీని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఇన్సూరెన్స్ కల్పించి, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని లోకేష్ బాబు సభ్యత నమోదు చేసుకున్న యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి గ్రామంలోని ప్రజలకు తెలియజేసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

బదిలీపై వెళ్లిన అధికారికి, బాధ్యతలు చేపట్టిన అధికారికి సన్మానం

విశాలాంధ్ర, సి.బెళగల్ : మండలంలో పనిచేస్తున్న ఈఓఆర్డీ సందీప్ ఇటీవల జరిగిన బదిలీల్లో నందవరం కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నందవరంలో ఈఓఆర్డిగా పనిచేస్తున్న ఈశ్వరయ్య స్వామి సి.బెళగల్ మండల ఈఆర్డిగా బాధ్యతలు చేపట్టగా మండలంలోని సర్పంచులు, తోటి అధికారులు, సిబ్బంది శుక్రవారం బదిలీపై వెళ్లిన అధికారులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఈఓఆర్డి సందీప్ మాట్లాడుతూ.ప్రతి అధికారికి బదిలీ అనేది తప్పని సరి అని ఉన్నన్ని రోజులు ఉద్యోగంలో విధులు సక్రమంగా నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందించాలని వారు కోరారు. అప్పుడే ప్రజల నుండి మన్ననలు పొందవచ్చుని సందీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాండ్ర, ఎమ్మెల్యే గిత్త

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో నందు టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షకీల్ అహ్మద్ కూతురు వివాహానికి శుక్రవారం టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్య ముఖ్యఅతిథిలుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ముందుగా వారికి టిడిపి పట్టణ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, నియోజవర్గం ముఖ్య నాయకులు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉద్యోగులకు ఘన సన్మానం

విశాలాంధ్ర, కోడుమూరు : కోడుమూరు జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సిబ్బందిని పాఠశాల ఉపాధ్యాయిని- ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక జివిఆర్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి ఉపాధ్యాయ బృందం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం తైమూర్ భాష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బదిలీ పై వెళు తున్న ఉద్యోగులు జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖాదర్,రికార్డ్ అసిస్టెంట్ వై.శ్రీని వాసులు, లైబ్రరీ అసి స్టెంట్ డిఈ రాధారాణిలను పాఠశాల ఉపాధ్యా యులు, నాన్ టీచింగ్ సిబ్బంది కలిసి దుశ్శాలువాలు, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ స్టాఫ్ యూనియన్ తాలూకా కార్యదర్శి గాజుల కృష్ణమోహన్ బదిలీపై వెళ్తున్న ఉద్యో గులకు గుర్తుగా కానుకలు అందజేశారు. పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలపై పలువురు వక్తలు కొనియాడారు. హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల ఎఫ్ఏసి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన తైమూర్ భాషను ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ సిబ్బంది శాలువా,పూలమాలలు వేసి ఘనంగా సత్క రించారు. స్థానాలలో జూనియర్ అసిస్టెంట్ ఏపుల్లయ్య, రికార్డు అసిస్టెంట్ రవిమునీంద్రస్వామి,లైబ్రరీ అసిస్టెంట్ దండు కుమార్ నాయుడులు వచ్చారు.

ఘనంగా డాక్టర్ గురురాజా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల ప్రాంతవాసి డాక్టర్ గురు రాజ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం గురురాజా మిత్రమండలి సభ్యులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాండురంగ స్వామి, ఆంజనేయస్వామి, షిరిడి సాయిబాబా, అంకాలమ్మ, చౌడేశ్వరి దేవాలయాల్లో పూజ నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు రాజా మిత్రమండలి అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి, సెక్రెటరీ గద్దం రామకృష్ణారెడ్డి, గద్దం నాగేశ్వర్ రెడ్డి, సమీర్ బాష, మోహన్‌రెడ్డి, ఓబన్న, రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టపాకాయల విక్రయదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : టపాకాయల విక్రయ దారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ క్రాకర్స్ విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల విక్రయదారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. టపాకాయల విక్రయిదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్ రవి ప్రకాష్, ఆఫీస్ సిబ్బంది, పోలీసు, ఫైర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మన బనగానపల్లె మన ఆరోగ్యం

: బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లె: పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు నిషేధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని పాదుపు భవనంలో ప్లాస్టిక్ నిషేధం కొరకు పట్టణంలోని వర్తకులతో బీసీ ఇందిరమ్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ సంక్రాంతి తర్వాత పట్టణంలో వ్యాపారస్తులు ప్లాస్టిక్ బ్యాగులు కవర్లు అమ్మరాదన్నారు. అదేవిధంగా ఆవులను ఆదివారం నాటి నుండి ఆవులను రవ్వల కొండ గోశాలకు తరలిస్తున్నట్లు ఆదేశించారు. ఆవులు ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల ఆరోగ్య సమస్యల గురవుతున్నాయాని, ఆవుల వలన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి అన్నారు. మానవులు ప్లాస్టిక్ కవర్లు పేపర్లు కాలువలలో వేయడం వల్ల దోమలు వ్యాప్తి చెందడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. మన ఆరోగ్యం మన బనగాన పల్లె పేరుగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, భరతుడు కాసుల జంగం శెట్టి, శివయ్య, కృష్ణ, వ్యాపారస్తులు, మేజర్ గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: రీసర్వేలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొండుపల్లె గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలో ఎక్కువ శాతం రైతుల నుండి భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విస్తీర్ణం పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

నంద్యాల ప్లంబర్ అసోసియేషన్‌కు రూ.30 వేల విరాళం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్లంబర్ అసోసియేషన్‌కు రూ.30 వేల విరాళాన్ని ఆశీర్వాద్ పైప్స్ వారు అందజేశారు. ఈ సందర్భంగా ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ నంద్యాల ప్లంబర్ అసోసియేషన్‌కు ఆశీర్వాద్ పైప్స్ తరుపున ఏరియా మేనేజర్ బాలాజీ, ఉమ్మడి కర్నూలు జిల్లా డిస్ట్రిబ్యూటర్ శ్రీలక్ష్మీ సేల్స్ కార్పొరేషన్ యజమాని సంపత్ రెడ్డి, కౌశిక్ రెడ్డిలు నంద్యాల ప్లంబర్ అసోసియేషన్ కు రూ.30 వేలు విరాళంగా అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీలక్ష్మీ సేల్స్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ శివానంద రెడ్డి, షాపు యజమానులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పశు గణనకు సహకరించండి

విశాలాంధ్ర-చాగలమర్రి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కోరారు. శుక్రవారం పశుగణన కార్యక్రమాన్ని ఎంపీపీ వీరభద్రుడు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ బాషలు విడివిడిగా గోడపత్రికలను విడుదల చేశారు. అనంతరం ఏడీ మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీలో పరిధిలో గల గ్రామాల్లో పశుగణన చేపట్టడం జరుగు తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు భూమిలేని కుటుంబాలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న పశుసంవర్ధక శాఖ రంగాన్ని మెరుగు పరచడానికి అవసరమయ్యే నిధులు పథకాల రూపకల్పన అమలు పర్యవేక్షణకు ఈ పశుగణన ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. పశుగణనపై సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి పూర్తి సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందన్నారు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి కుటుంబంలో పెంచుకుంటున్న ప్రతి జంతువు పేరు పశుపక్షాదుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుం దన్నారు. విషయ సేకరణ దారులకు ఇంటి యజమానులు సహకరించా లని కోరారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు రవి, దీప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పాడి రైతుల సర్వే గణాంకాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ పథకాలు పాడి రైతులకు అందరికీ వర్తించేలా చూడాలని రాష్ట్రరోడ్లు భవనాల శాఖ మంత్రి సతీమణి బీసీ ఇందిరమ్మ పశుసంవర్ధన శాఖ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కోయిలకుంట్ల పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో డాక్టర్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో 21వ అఖిలభారత పశు గణాంక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ ఇందిరమ్మ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లి సర్వే చేసే సమయంలో రైతులు లేకపోయినప్పటికీ ఓపిక పట్టి మరోసారి వెళ్లి రైతులకు ఏ పశువులు ఉన్నాయి, ఎన్ని పశువులు ఉన్నాయని గుర్తించి వాటికి యాప్‌లో పొందుపరిచి నమోదు చేయించి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేయాలన్నారు. ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28 వరకు సమయం ఉంటుందని, సర్వేలో ఎటువంటి పొరపాటు చేయకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గద్దం నాగేశ్వర్ రెడ్డి, పెనుగొండ శేఖర్, గద్దం అమర్నాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

విశాలాంధ్ర- జూపాడుబంగ్లా: భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తరిగోపుల గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, రస్తా వివాదాలు, ఏదైనా పొలాల తదితర సమస్యలు ఉంటే వినతులు ఇవ్వాలని ఆయన తెలిపారు. అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కారం చూపుతామన్నారు. గ్రామ సభలో 71 మంది రైతులు వివిధ సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు తహశీల చంద్రశేఖర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. దరఖాస్తుల పరిశీలించి త్వరగా పరిశీలిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, మండల సర్వేయర్ అతిఫ్, వీఆర్వో చంద్రశేఖర్ నాయుడు, మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు మందడి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ అంజనమ్మ, తెలుగు యువత మండల అధ్యక్షులు మందడిదొర బాబు రెడ్డి, కోట్ల ఆదినారాయణ రెడ్డి, లక్ష్మన్న,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 26, అక్టోబర్ 2024

పశుగణన సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 21 వ అఖిలభారత పశుగణనకు సంబంధించిన గోడ పత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశమంతా 21వ అఖిలభారత పశుగణన, ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 6.20 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. పట్టణ ప్రాంతాలలో 3వేల ఇండ్లకు, గ్రామీణ ప్రాంతాలలో 2వేల ఇండ్లకు ఒక ఇనుమేరేటర్ను నియమించడం జరిగిందని, జిల్లాలోని 31 మండలాలలో 493 పల్లెలలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశుగణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిడి రమేష్ రెడ్డి, ఏడీలు శ్రీలక్ష్మి రాధిక, వి.ఎల్. ఓ రంగారెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రబీ సీజన్ వరి, వేరు శెనగ, టమాటా పంటలకుసంబంధించి రబీ, 2024 -25 సంవత్సరానికి రైతులు పంట బీమా చేయించుకోవాలని, వరికి డిసెంబర్ నెల ఆఖరిలోపు, వేరుశెనగ, టొమాటోకు డిసెంబరు 15 లోపు నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ అనుబంధ శాఖల, భీమాకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించి వంటల భీమా పథకం పై పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ నుంచి 2019 ముందు నాటి పంటల బీమా విధానమే అమలు లో ఉందని ఇందులో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా (పి ఎమ్ ఎఫ్ బి వై) మరియు సవరించిన వాతావరణ ఆధారిత భీమా పథకాలపై రైతుల అవగాహనకల్పించా లని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పంటలవారీగా నిర్ణయించిన ప్రీమియాన్ని రైతులే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. మీ సేవ కేంద్రం లేదా సచివాలయులకు వచ్చి రైతులు ప్రీమియాన్ని చెల్లించవచ్చునన్నారు. సిసిఆర్సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వరి పంటకు డిసెంబర్ 31వ తేదీలోగా జొన్న, శనగ, మొక్కజొన్న, మిరప పంటలకు మాత్రం డిసెంబర్ 15వ తేదీ లోపు ప్రభుత్వం నిర్ణయించిన బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పంట రుణాలు తీసుకునే సమయంలో ప్రీమియం డబ్బును బ్యాంకులోమినహాయించుకునేలా రైతులు అంగీకారం తెలుపవచ్చునని రుణాలు తీసుకోని వాళ్ళు విడిగా కూడా డబ్బును చెల్లించవచ్చునని కలెక్టర్ తెలిపారు. వరికి ఎకరాకు రూ.630, వేరుశెనగకు రూ.480 మరియు టొమాటో పంటకు ఎకరాకు రూ .1600 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.ముఖ్యంగా జిల్లాలో ఇటీవల కురిసిన పంట మరియు ఇతర నష్టాల అంచనాల జాబితాలను రెండు రోజులలో రూపొందించి, సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్) కొరకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో మరియు సచివాలయాలలో వుంచి, తనకు సమర్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.వి. సుబ్బారావు, సిపిఓ విజయకుమార్, ఎల్ డి యం రమణ కుమార్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు దాసు, పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల అండతో వీఆర్ఏ మోసాలు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని శివపురం గ్రామం చక్రాయపేట గ్రామ పొలం సర్వేనెంబర్ 531 లో రెండు ఎకరాల 17 సెంట్ల భూమి కలదు, ఈ భూమి శివపురం గ్రామానికి చెందిన తలారి తిరుపాలు కు సంబంధించిన భూమి, అయితే ఈ భూమిని శివపురం గ్రామానికి చెందిన 17 మంది వారికి కావాల్సినంత ఒక్కొక్కరు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, సెంట్లుభూమిని కొనుక్కొని అగ్రిమెంట్ చేయించుకుని ప్రభుత్వ పక్కా గృహాలు కూడా నిర్మించుకున్నారు. ఇలాంటి భూమిని రెవెన్యూ అధికారుల అండదండలతో బండమీద పల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ ఓబుల పతి అదును చూసి భార్య మన్నేపాకుల లక్ష్మి పేరు మీద సర్వేనెంబర్ 531 ఒకటో లెటర్ లో రెండు ఎకరాల 17 సెంట్లు అందులో స్మశానం వదలకుండాపట్టా పాసుబుక్కులు చేయించు కొని బ్యాంకులో రుణం పొంది అర్హులైన లబ్ధిదారులను మోసం చేసిన ఘనుడు వీఆర్ఏ ఓబుల్ పతి మమ్మల్నితీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, శివపురం దళితులు శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత రెండు సంవత్సరముల నుండి ఈ విషయమైస్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన నూ మాకు ఇంతవరకు న్యాయం జరగలేదని, దళితులు వాపోతున్నారు. మా ఇళ్లను స్థలాలను అక్రమంగా పట్టా చేయించుకున్న వీఆర్ఏ ఓబులపతి మీరేం చేసుకుంటారో చేసుకోపో అని మా మీదికి వస్తున్నాడనిఇప్పటికైనా అధికారులు వీఆర్ఏ ఓబులపతిని సస్పెండ్ చేసితగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లబ్ధి దారులు నారాయణస్వామి, సన్నాగప్ప చంద్ర, చిన్న ఎర్రప్ప, శివయ్య, నగేష్, రామంజి, బాల నాగన్న పాల్గొన్నారు.

స్వతంత్ర సమర యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని ఉన్న నాలుగు కూడళ్లలో మధ్యలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని లోక కళ్యాణ ప్రజా సాక్షి సమితి అధ్యక్షుడు సుబ్బారాయుడు, పలారం ఉమేష్లు పేర్కొన్నారు. శుక్రవారం లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి ఆధ్వర్యంలో మురళి ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ లక్ష్మి విద్యానికేతన్ శ్రీ బాలాజీ ప్రైమరీ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మండలంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ, బాలగంగాధర్ నాథ్ తిలక్,ఝాన్సీ రాణి లక్ష్మీ బాయి, చంద్రశేఖర్ ఆజాద్,ఇతర ప్రముఖుల విగ్రహాలను వాళ్ల పేర్లతో సహా ప్రభుత్వమే స్వయాన ప్రతిష్టించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్ తహల్దార్ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

నేటి నుండి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-యాడికి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండి టిడిపి సభ్యత్వ నమోదు యాడికి మండల వ్యాప్తంగా చేయనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదుకు రూ.100 సాధారణ రుసుము, రూ5000 శాశ్వత సభ్యత్వ రుసుము ఉందన్నారు. సభ్యత్వము తీసుకున్న వారికి రూ. 5లక్షల బీమా సదుపాయం ఉంటుందన్నారు. అదేవిధంగా సభ్యుడి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం కూడా పార్టీ సాయం అందిస్తుందన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ సభ్యత్వానికి అర్హులన్నారు. పార్టీ సభ్యత్వం యాడికి మండలంలో అత్యధికంగా చేయించడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీలను శుక్రవారం దేవదాయ శాఖ అధికారి వన్నూరు స్వామి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ 4 నెలల 24 రోజులలో స్వామివారికి హుండీలు ద్వారా రూ, 29,70,873 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశ గడువు పొడగింపు

విశాలాంధ్ర-అనంతపురం: కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంగళగిరి వారి ఉత్తర్వులుమేరకు ఎం పి హెచ్ డబ్ల్యు ఫిమేల్ ట్రైనింగ్ స్కూల్ అనంతపురం నందు ఏఎన్ఎం కోర్సులో ప్రవేశం కొరకు అప్లికేషన్లను సమర్పించు టకు గడువు ఈనెల 31 వరకు పొడిగించడం జరిగిందని అలాగే ఈ కోర్సులో చేరుటకు వయసుతో నిమిత్తం లేకుండా చేరవచ్చునని, ఆసక్తి గల అభ్యర్థులు వినియోగించుకోగలరని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ప్రకటనలో కోరారు.

పశు గణన ప్రారంభం

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామ పంచాయతీలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించామని పశువైద్యాధికారిని డాక్టర్ ఉష తెలిపారు. సర్పంచ్ త్రిలోక్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళీమోహన్, షేక్షావలి, నాయుడు పాల్గొన్నారు.

ఉగ్రరూపం దాల్చిన వేదవతి హగరి

విశాలాంధ్ర-కణేకల్లు: శుక్రవారం కనేకల్ మాల్యం మధ్యలో ఉన్న వేదావతి హగరి ఉగ్ర రూపం దాల్చినది. నది మీదుగా ఎవరు వెళ్లరాదని వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నదని ప్రమాదం జరగవచ్చని మైకు ద్వారా తెలుపుతున్నారు. ఇంకా ప్రజలు వాహనాలు ఉరుకొండకు కనేకల్ కు రాను పోవుటకు కనేకల్ చెరువు కట్ట మీదుగా వెళ్ళవచ్చునని తెలిపారు. కనేకల్ మాల్యం మధ్యలో ఉన్న వేదవతి హగరి నది మీద ఉన్న మట్టి రోడ్డు అంతా వరద నీరు ఉధృతికి కొట్టుకొని పోయినది. ఇదివరకు కురిసిన భారీ వర్షాల కారణంగా భైరవాన తిప్ప డ్యామ్ లోకి కూడా వరద నీరు ఎక్కువగా వచ్చి చేరుతుండటంతో ఈ డ్యాం గేట్లు ఎత్తి వేయడంతో ఈ వరద ఉగ్రరూపం దాల్చి ఉధృతికి నీటి దాటికి మట్టి రోడ్ అంతా కొట్టుకొని పోయినది. పై నుండి భారీగా నీరు ఉధృతంగా చేరడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలు ఎవరు అటువైపు వెళ్ళరాదని వేరే దారిలో కనేకల్ హెచ్ ఎల్ సి చెరువు గట్టుమీద నుండి మీదుగా వెళ్లవచ్చునని ప్రజలు వాహనాలు కూడా అందరూ ఆధారి నుండి వెళ్ళవచ్చునని తెలిపారు. ప్రజలకు ఎవరికి ఎటువంటి అపాయము జరగకుండా ఉండేందుకు తహశీల్దార్ డిపార్ట్మెంట్ వారు హగరి దగ్గర ఫ్లెక్సీ బ్యానర్ను ఏర్పాటు చేశారు. శుక్రవారం రోజున ఇంకా వేదవతి నీరు ఉగ్ర రూపం దాల్చడంతో ఈ నీరు తగ్గే వరకు ప్రజలు అటువైపు రాకుండా ఉండేందుకు ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడనే ఉండి ప్రజలను అటువైపు వెళ్ళకుండా ఎవరికి ఎటువంటి అపాయం జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకుంటున్నారు.

గంగవరంలో పర్యటించిన ఉద్యాన అధికారి

విశాలాంధ్ర-బెలుగుప్ప: బెలుగుప్ప మండలం లోని గంగవరం గ్రామం లో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో పర్యటించారు. అలాగే ఉద్యాన శాఖ అమలు చేసే 2024-25 ఆర్థిక సంవత్సరం, ఎం ఐ డి హెచ్- కొత్త పండ్లతోటల విస్తరణం కింద దానిమ్మ, అరటి, బొప్పాయి- విడిపూల సాగు హైబ్రిడ్ బంతిపూలు, హైబ్రిడ్ చామంతి, లిల్లీ, కనకాంబరం ఆర్కెవివైలో హైబ్రిడ్ వెజిటబుల్ సీడ్ కింద -ఉల్లి, బెండ, వంగ ఇతర హైబ్రిడ్ కూరగాయల సాగు చేసిన వాళ్ళు ఎవరైతే ఉంటారో వారికి 1హెక్టార్కి రూ.3వేలు, ప్యాక్ హౌసు ఫారం పొందు, కమ్యూనిటీ ఫారం పొండ్లు 40 నుంచి 50శాతం రాయితీ అందించడం జరుగుతుంది. తైవాన్ స్పెయర్లు అందిస్తున్నారని ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని కావాల్సిన రైతులు గ్రామస్థాయిలో ఉన్న ఆర్ఎస్కే సిబ్బందిని సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందరూ కలిసి అభివృద్ధి చేద్దామని హెచ్డిఎస్ చైర్మన్ లక్ష్మీదేవి, ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, తహసిల్దార్ ఈశ్వరశెట్టిలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. తరుణ్సాయి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో బిల్డింగులో లీకేజ్ కావడం పుచ్చులూడిపోవడం విద్యుత్ సమస్యతో ఏం కంప్యూటర్ సిస్టం పని చేయకపోవడం, డ్రైనేజ్ లేకపోవడం వల్ల వర్షం నీటితో కాంపౌండ్ అంత నిండిపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సమావేశం ఏర్పాటుకు సరైన భవనం లేకపోవడంతో నూతనంగా మీటింగ్ హాల్ నిర్మించాలని, ప్రాథమిక ఆరోగ్య సమస్యలపై ప్రతిపాదనలు తయారుచేసి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారం కృషి చేస్తామని వారు తెలిపారు.

మహర్షి వాల్మీకి జయంతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామం నందు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను శుక్రవారం వైభవంగా ప్రారంభించారు. నిర్వహిస్తున్నట్లు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గంగా పూజ,వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం తోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలనునిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి బి.టి. అనిల్ కుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు పంచాయతీ టిడిపి కన్వీనర్ హనుమంతరాయ, పాఠశాల కమిటీ చైర్మన్ రాజప్ప, బస్ ఏజెంట్ గుండప్ప, హనుమంతరాయప్ప, మను కుమార్, తదితరులుపాల్గొన్నారు. గుండప్ప అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంని ర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి కుల బాంధవులు మరియు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొనాలని తెలిపారు.

సభ్యత్వ నమోదును కీలకంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: నేటి నుంచి టీడీపీ ప్రారంభించనున్న సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతతో కీలకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ శ్రేణులకు దిశానిర్దేశ్యం చేశారు. చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలో సభ్యత్వ నమోదుపై నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీ జనం నుంచి వచ్చిన పార్టీ అని.. మన బలం ఏంటన్నది ఈ సార్వత్రిక ఎన్నికల్లోనే అర్థమైందన్నారు. ప్రతి మండలంలో, ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇద్దరు సభ్యులతో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత నమోదు ఉంటుందని వివరించారు.

రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు 360 మందికి ఆసుపత్రిలోని వైద్యులు నర్సుల చేతుల మీదుగా భోజనపు ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు అవుల కిష్టప్ప జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసులు నిర్వహించడం జరిగిందని, ఇందుకు తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా త్రిశూల్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ తలుపుల మండలానికి బదలిపై వెళ్లగా, ఆయన స్థానంలో మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్గా త్రిశూల్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి నుండి గుడిబండకు రావడం జరిగిందని, మండలంలోని హౌసింగ్ లబ్ధధారులకు అందుబాటులో ఉండి పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

క్రికెట్ అసోసియేషన్ విజేత ఎ-లెవెల్స్ టీం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలో సుమారు 15 రోజులుగా సోమందేపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ శుక్రవారం చివర మ్యాచ్ నిర్వహించగా ఇందులో థాల టీం వర్సెస్ ఎలివేన్స్ టీం తలపడగా విజేతగా ఎలివేన్స్ టీం నిలిచింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర, తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిసిహరి, టిడిపిటౌన్ అధ్యక్షులు వడ్డే సూరి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు ఎలాంటి ఘటనలు జరగకుండా, పక్షపాత ధోరణికి తావులేకుండా నిర్వహించిన జనసేన మండల కన్వీనర్ జేబీవులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు, రుక్సానా జ్యువెలర్స్ యజమాని షా షా, మద్దిలేటి మనోజ్ ఆనంద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని, జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలన్నారు. పట్టణంలోని పాఠశాలలలో హెల్మెట్ ధరించడం ప్రాముఖ్యతను, ట్రిపుల్ రైడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, సంబంధిత సమస్యలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ నందు ఒక సంవత్సరకాలంలో 13 ప్రమాదాలు జరిగాయన్నారు. అందులో 15 మంది మరణించారని, మనం గుర్తించిన బ్లాక్ స్పాట్ నందు మరల ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే వీటిపై ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగంలో వారు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

మిట్స్ ప్రిన్సిపాల్‌కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.సి యువరాజుకు రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2024 అవార్డును శుక్రవారం కర్నూల్ లోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూ ఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శనావు, మాజీ వీసీ రంగ జనార్ధన్ అందజేశారు. బిటెక్ ఈఈఈ చదివిన కాగితి భార్గవి కు బెస్ట్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థి-2023 అవార్డు, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ చదివిన కార్తీక్ కోవి కు బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్-2023 రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. ఈ సంవత్సరానికి 3 అవార్డులను దక్కిన్చుకోవడం ఆనందంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు, విద్యార్థులు అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కాగితి భార్గవి, కార్తీక్ కోవిలను అభినందించారు.

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా అవగాహన..

విశాలాంధ్ర-అనంతపురం: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు అవగాహన చేయాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ పిలుపునిచ్చారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పాల్పడే సైబర్ నేరాలను అరికట్టడంలో అందరి పాత్ర ఎంతైనా ఉందన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు " సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచి సమాజం నిర్మించడంలో విద్యార్థుల, యువత పాత్ర కీలకమైందన్నారు. చెడును దూరం చేసుకుని మంచికి బాటలు వేయాలన్నారు. డీఎస్పీ వి.శ్రీనివాసరావు, త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , ఆనంద్, లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్, జాఫర్, రమేష్ నాయక్ మరియు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు భరోసా... విజిబుల్ పోలీసింగ్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో ప్రతీరోజు సాయంత్రం వేళల్లో పోలీసులు చేస్తున్న విజిబుల్ పోలీసింగ్ వల్ల ప్రజల భద్రతకు భరోసా కల్గుతోంది. ప్రతీ రోజూ చేపట్టే ఫుట్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలతో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతి భద్రతల పరిరక్షణ సుగమమవుతోంది. జిల్లా లో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధుల్లోను గడచిన 24 గంటలలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం నాశనం కావడం, ప్రాణాలు పోవడం, తదితర అనార్థాలను ప్రజలలో అవగాహన చేయడం కోసం జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఆయా పోలీసులు113 కార్యక్రమాలు చేపట్టారు. మట్కా, పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఉరవకొండ యుపిఎస్, యల్లనూరు పోలీసులు వేర్వేరుగా దాడులు నిర్వ హించి మట్కాకు సంబంధించి 02 కేసులు నమోదు చేసి ఇద్ద రిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 33,900 నగదు సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 156 ఏటిఎం కేంద్రాలను చెక్ చేశారు.

బఫర్ నిల్వలపై డీలర్లు వినతి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన చౌక ధాన్యపు డిపో డీలర్ల వద్ద నిల్వ ఉన్న నిత్యవసర సరుకులు (బఫర్) నిల్వలపై పూర్తి విచారణ చేపట్టి శాఖాపంమైన చర్యలు తీసుకోవాలని డీలర్లు శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, సిఎస్డిటి విజయ నిర్మల కు ఫిర్యాదు చేశారు. డీలర్లు పిట్టా రాజారెడ్డి, బాబు, అంజినప్ప, మల్లాపల్లి ఓబుళరెడ్డి, జయరామి రెడ్డి, రాజు, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

నేడు లేపాక్షి లో ఉచిత ఆరోగ్య శిబిరం..

విశాలాంధ్ర-లేపాక్షి : కంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లేపాక్షి మండల జనసేన నాయకుడు లోకేష్ తెలిపారు. శనివారం ఉదయం ఈ శిబిరాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.

వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఆగళి : మండల పరిధిలోని కేంకేరా గ్రామంలో శుక్రవారం టీడీపీ నాయకులు రాజన్న కుమారుని నామకరణ వేడుకల్లో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరులు మాజీ సర్పంచ్ చంద్రప్ప, జడ్పిటిసి ఉమేన్స్ కన్వీనర్ కుమార్ స్వామి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భర్త కావాలంటూ.. న్యాయపోరాటం చేస్తున్న మహిళ

విశాలాంధ్ర-పెనుకొండ : తన భర్త తనకు కావాలంటూ ఓ భార్య, భర్త ఇంటి మందు న్యాయ పోరాటానికి దిగింది. మండల పరిధిలోని అద్ద దాకులపల్లి గ్రామానికి చెందిన అంచినప్ప కుమారుడు అనిల్ తో గత మూడేళ్ల నుంచి ప్రేమ వ్యవహారము నడిపి ఈ ఏడాది జూన్ రెండవ తేదీన పెద్దలకు సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. తర్వాత అత్తమామలకు ఇష్టం లేక భార్య, భర్తలను విడదీసి భర్తను కనపడకుండా చేసినారని, తనకు భర్త కావాలని గోరంట్లకు చెందిన అంజనప్ప కుమార్తె మీనాక్షి న్యాయ పోరాటానికి దిగింది. తన బంధువులు, తన తల్లిదండ్రులతో కలిసి న్యాయం కావాలని, న్యాయపోరాటం చేస్తోంది. తన భర్తను తనకు కాకుండా అత్త మామలు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిందివ. ఈ విషయమై పుట్టపర్తి ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదుల దినోత్సవం ఫిర్యాదు చేయగా గోరంట్ల పోలీస్ స్టేషన్కు పిలిపించి, తనకు న్యాయం చేయనందున భర్త ఇంటి ఎదుట న్యాయపోరాటం చేస్తున్నానని బోరున విలపించింది. ఈ సంఘటనపై పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లను వివరణ అడగగా వారు పెనుకొండ పోలీస్టేషన్లో కాకుండా గోరంట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు చర్య తీసుకుంటామన్నారు. నాకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని న్యాయం పోరాటం చేస్తున్నది.

ఆలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు చోటివ్వడం హర్షనీయం

విశాలాంధ్ర-శింగనమల: ఆలయ కమిటీ లో నాయి బ్రాహ్మణులకు చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకు కూటమి ప్రభుత్వానికి టీడీపీబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ఆలయ కమిటీ పాలకవర్గంలో 15 సభ్యుల నుంచి 17 సభ్యులుగా పెంచేలా జీవోను సవరణ చేసి నాయీ బ్రాహ్మణుల నుంచి ఒకరిని ఆలయ పాలక కమిటీలో నామినేటెడ్ చేసేందుకు శాసనసభలో మంత్రివర్గం తీసుకున్న చారితాత్మక నిర్ణయానికి నాయీ బ్రాహ్మణులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి రుణపడి ఉంటామన్నారు. పార్టీ బీసీల పార్టీ అని మరొకసారి రుజువయిందని బీసీ ,ఏ కులానికి చెందిన నాయి బ్రాహ్మణులకు దేవాలయ పాలక వర్గం కమిటీల్లో సభ్యునిగా ఒకరికి అవకాశం కలిగించడం ద్వారా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్ద పీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో ఆలయ పాలకవర్గాల్లో ఓ సభ్యునిగా నాయి బ్రాహ్మణులను నియమిస్తూ ఉత్తర్వు ఇచ్చినా సభ్యుల సంఖ్య పెంచలేదని దీనివల్ల పాలకవర్గ సభ్యుల్లోని రిజర్వేషన్ కింద బీసీలకు సంబంధించి నాయి బ్రాహ్మణులకు అవకాశం దక్కుతు న్నప్పటికీ ఇతర బీసీలకు అవకాశం ఉండటం లేదని, ఇప్పుడు పెంచిన ఇద్దరు సభ్యులలో ఒకటి బ్రాహ్మణులకు మరొకటి నాయి బ్రాహ్మణులకు అవకాశం తప్పక దక్కుతుందన్నారు.

జాబ్ మేళాకు అపూర్వస్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ చదివిన 135 మంది నిరుద్యోగ అభ్య ర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా ప్రతిభను బట్టి 78 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వై. సురేష్ బాబు మాట్లాడుతూ జాబ్ మేళా కార్యక్రమానికి టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తుట్ గ్రూప్, బెల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు కంపెనీలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీఎస్ఎస్డిసి మరియు సీడప్ చైర్మన్ దీపక్ రెడ్డి సూచనలు మేరకు ఈ జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి మేళాలలో నిరుద్యోగ యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ప్రస్తుత కాలంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని యువత వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత యువత ఉద్యోగ అవకాశాలు సాధించాలని తెలిపారు. ఎంపికైన పలువురు యువతీ యువకులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. కళాశాల అధ్యాపక బృందం ఎన్.సులోచన, అలియాఫ్ హుస్సేన్, ఏపీఎస్ఎస్ డిసి కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఇంచార్జ్ అనిల్, సీడప్ కోఆర్డినేటర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.